క్లుప్తంగా

మ్యాథ్స్ టాలెంట్ టెస్ట్‌లో ప్రతిభ



విద్యార్థినికి మెమొంటో, సర్టిఫికెట్ అందజేస్తున్న డిప్యూటీ ఈఓ

పోలాకి (నరసన్నపేట): సిక్కోలు గణిత ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో జిల్లా స్థాయిలో నిర్వహించిన మ్యాథ్స్ టాలెంట్ టెస్ట్‌లో పోలాకి ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన 10వ తరగతి విద్యార్థిని కోరాడ అక్షయ ప్రతిభ కనబరిచారు. జిల్లా స్థాయిలో 7వ ర్యాంకును పొందారు. ఈ సందర్భంగా ఆదివారం శ్రీకాకుళంలో నిర్వహించిన జాతీయ గణిత దినోత్సవం వేడుకల్లో విద్యార్థినికి డిప్యూటీ ఈఓ పగడాలమ్మ అవార్డు ప్రదానం చేశారు. హెచ్ఎం ఆర్.లక్ష్మి, ఉపాధ్యాయులు భానుప్రకాశ్, గంగరాజు తదితరులు పాల్గొన్నారు.

ఇంటింటికీ అయోధ్య రాముడి అక్షింతలు



మాట్లాడుతున్న హాటకేశం

సారవకోట: వచ్చే ఏడాది అయోధ్యలో శ్రీరామ మందిరం ప్రతిష్ట కార్యక్రమంలో భాగంగా అక్కడి నుంచి వచ్చిన అక్షింతలు ఇంటింటికీ చేరాలని కార్యాచరణ కమిటీ నిర్వాహకులు జి.హాటకేశం అన్నారు. మండల కేంద్రంలోని స్వర్ణమణి అమ్మవారి ఆలయ ప్రాంగణంలో మండలంలోని పలు గ్రామాల నుంచి హాజరైన నిర్వాహణ కమిటీ సభ్యులతో ఆదివారం మాట్లాడారు. అయోధ్య నుంచి వచ్చిన అక్షింతలు, స్వామి వారి చిత్రపటం, కరపత్రం ప్రతీ ఇంటికి చేరేలా చూడాలన్నారు. విశ్రాంత ఏపీఓ సత్యమూర్తి, హనుమాన్ భక్త సమాజం సభ్యులు పాల్గొన్నారు.

జయకుమార్‌కు అభినందన



ఎమ్మెల్యే రెడ్డి శాంతిని కలిసిన జయకుమార్

పాతపట్నం: జగనన్న రాష్ట్ర అభిమాన సంఘం, వ్యవస్థాపక అధ్యక్షుడు కావూరి జయకుమార్‌ను పాతపట్నం ఎమ్మెల్యే అభినందించి, కృతజ్ఞతలు తెలిపారు. పాతపట్నంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యేను జయకుమార్ ఆదివారం కలిశారు. జగనన్న ప్రజాచైతన్య యాత్ర వివరాలను ఎమ్మెల్యేకు తెలియజేశారు. ఈ నెల 21వ తేదీన సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పుట్టిన రోజుతో తాను చేపట్టిన ప్రజాచైతన్య యాత్ర ముగిస్తుందన్నారు. వైఎస్సార్ జిల్లా నుంచి శ్రీకాకుళం వరకు చేపట్టిన యాత్ర తీరును ఎమ్మెల్యే అడిగి తెలుసుకున్నారు.

శిలాఫలకం ధ్వంసం



సీసీ రోడ్డు నిర్మాణ శిలఫలకాన్ని ధ్వంసం చేసిన గుర్తుతెలియని వ్యక్తులు

ఆమదాలవలస రూరల్: మండలంలో కట్యాచార్యులపేట గ్రామ పంచాయతీ హనుమంతుపురం గ్రామానికి వెళ్లే పంచాయతీరాజ్ రోడ్డు నిర్మాణం కోసం వేసిన శిలాఫలకాన్ని గుర్తుతెలియని వ్యక్తులు శనివారం రాత్రి ధ్వంసం చేసినట్లు గ్రామస్తులు చెబుతున్నారు. చీమలవలస ఆర్అండ్‌బీ రోడ్డు నుంచి హనుమంతువురం గ్రామానికి వెళ్లే పంచాయతీరాజ్ రోడ్డు 1.8 కిలో మీటర్ల పరిధిలో రూ.90 లక్షల వ్యయంతో సీసీ రోడ్డును నిర్మించేందుకు ఆరు నెలల క్రితం శాసనసభ స్పీకర్ తమ్మినేని సీతారాం శంకుస్థాపన చేశారు. మరో వారం రోజుల్లో సీసీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభించే సమయంలో గుర్తుతెలియని వ్యక్తులు శిలాఫలాకాన్ని ధ్వంసం చేశారు. గ్రామాల అభివృద్ధి కోసం కృషి చేస్తున్న ప్రభుత్వంపై నిందలు వేయడానికి ఇలాంటి పనులు కొందరు వ్యక్తులు చేస్తున్నారని స్థానిక సర్పంచ్ ఎన్ని రామచంద్రరావు తెలిపారు. శిలాఫలకం ధ్వంశం చేసి అభివృద్ధిని అడ్డుకోలేరన్నారు. హనుమంతుపురం గ్రామానికి గ్రావెల్ రోడ్డును, ప్రస్తుతం వైఎస్సార్‌సీపీ హయాంలో సీసీ రోడ్డును వేసేందుకు స్పీకర్ ఎంతో కృషి చేయడం జరుగుతుందని తెలిపారు.

మద్యం సీసాలు స్వాధీనం

పాతపట్నం: స్థానిక ఆర్టీసీ కాంప్లెక్స్ వద్ద ఎస్ఐ మహమ్మద్ యాసిన్ ఆధ్వర్యంలో ఆదివారం తనిఖీలు నిర్వహించారు. సారవకోట మండలం బుడితి గ్రామానికి చెందిన ఇద్దరు యువకులు ద్విచక్రవానంపై ఆరు ఒడిశా మద్యం సీసాలను తీసుకువస్తుండగా స్వాధీనం చేసుకున్నారు. ద్విచక్ర వాహనాన్ని సీజ్, ఇద్దరిపై కేసు నమోదు చేశామన్నారు. ఈ తనిఖీల్లో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

మాట నిలబెట్టుకున్న సీఎం జగన్

- నిర్వాసితుల ఖాతాల్లో డబ్బులు జమ
- ముందే వచ్చిన క్రిస్మస్, సంక్రాంతి పండగలు

ఎల్.ఎన్.పేట: వంశధార నిర్వాసితులకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చిన మాట నిలబెట్టుకున్నారు. గత రెండు రోజులుగా నిర్వాసితుల బ్యాంకు ఖాతాల్లో నిధులు జమ అవుతున్నాయి. గత టీడీపీ ప్రభుత్వం మోసం చేస్తే సీఎం జగన్ నిర్వాసితులకు అండగా నిలిచారు. నిర్వాసితులకు అదనపు పరిహారం కింద రూ.216.71 కోట్లు విడుదల చేశారు. ఇందులో మొదటి విడతగా అనేక మంది నిర్వాసితులకు పరిహారం చెల్లించటం జరిగింది. కొన్ని సాంకేతిక కారణాలు, విచారణ సమయంలో సరైన పత్రాలు సకాలంలో సమర్పించని వారు మిగిలిపోయారు. వారికి చెల్లించాల్సిన అదనపు పరిహారం రూ.43.98 కోట్లు విడుదల చేయటంలో కాస్తా ఆలస్యం అయ్యేటప్పటికి పలువురు టీడీపీ నాయకులు తప్పుడు ప్రచారం చేపట్టారు.

మరింత నమ్మకం పెరిగింది.

జగనన్న మాట ఇస్తే తీర్చుతారని నమ్మకం పెరిగింది. నిర్వాసితులకు ఇస్తామన్న ప్రకారం ఆదనపు పరిహారం చెల్లించారు. ఒక్కొక్క నిర్వాసిత కుటుంబానికి రూ.లక్ష, భూములు కోల్పోయిన రైతులకు ఎకరానికి రూ.లక్ష చొప్పున్న ఆదనపు పరిహారం చెల్లించేందుకు అవసరమైన నిధులు విడుదల చేశారు. సాంకేతిక పరమైన కారణాలతో మిగిలిపోయిన నిర్వాసితులకు పరిహారం చెల్లంచడం జరుగుతుంది.



మెస్సేజ్ చూపుతున్న నిర్వాసితునితో గార్లపాడు సర్పంచ్ తొత్తడి మురళీకృష్ణ

వందలాది కుటుంబాల్లో సంతోషం

వంశధార పునరావాస కాలనీల్లో క్రిస్మస్, సంక్రాంతి పండగ సందడి నెలకొంది. నిర్వాసితులకు అదనపు పరిహారం చెల్లండటంతో వందలాది కుటుంబాలు సంతోషంగా ఉన్నాయి. ప్రభుత్వం చెల్లించిన అదనపు పరిహారం భవిష్యత్ అవసరాలకు ఎంతగానో ఉపయోగపడతాయని లబ్ధిదారులైన నిర్వాసితులు చెబుతున్నారు.

పరిహారం అందింది



ప్రభుత్వం నుంచి విడుదలైన ఆదనపు పరిహారం బ్యాంకు ఖాతాలో జమైనట్లు సెల్‌కు మెసేజ్ వచ్చింది. గత ప్రభుత్వం ఇచ్చిన డబ్బుల్లో అనేక రకాల వసూల్లు జరిగేవి. జగనన్న ఇచ్చిన డబ్బులు నేరుగా బ్యాంకు ఖాతాలో జమ అవుతున్నాయి. రూపాయి కూడా అనవసర ఖర్చు లేకుండా నిర్వాసితులకు అందుతున్నాయి.

– పొన్నాన నాగభూషణరావు, వంశధార నిర్వాసితుడు, చిన్నకొల్లివలస ఆర్ఆర్ కాలనీ, ఎల్.ఎన్.పేట

ఏసు లోక రక్షకుడు



సెమీ క్రిస్మస్ కేక్ కట్ చేస్తున్న స్పీకర్ తమ్మినేని సీతారాం

- సెమీ క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న స్పీకర్ తమ్మినేని సీతారాం

సరుబుజ్జిలి: ఏసు చూపించిన మార్గంలో పయనించాలని శాసనసభ స్పీకర్ తమ్మినేని సీతారాం తెలిపారు. బూర్జ మండలంలోని రాజుపేటలో నియోజకవర్గ స్థాయి పాస్టర్ల సంఘం ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన సెమీ క్రిస్మస్ వేడుకల్లో స్పీకర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పాస్టర్లు ఏర్పాటు చేసిన సెమీ క్రిస్మస్ కేక్‌ను కట్ చేశారు. ఈ సందర్భంగా స్పీకర్ మాట్లాడుతూ ఎదుట మనిషిని ప్రేమించే తత్వం ప్రతీ ఒక్కరిలో ఉండాలన్నారు. అందరూ శాంతియుతంగా, సమానత్వంతో మెలగాలని క్రీస్తు సందేశం చెబుతుందన్నారు. మండల ప్రత్యేకాహ్వానితుడు కర్నేని నాగేశ్వరరావు, జెడ్పీటీసీ సభ్యుడు బెజ్జిపురం రామారావు, రాష్ట్ర టిడ్కో డైరెక్టర్ ఖండాపు గోవిందరావు, సచివాలయం కో ఆర్డినేటర్ గుమ్మడి రాంబాబు, డీసీఎంఎస్ డైరెక్టర్ జల్లు బలరాంనాయుడు పాల్గొన్నారు.

సైకత శిల్పికి సన్మానం

ఆమదాలవలస రూరల్: గాజులకొల్లివలస గ్రామానికి చెందిన సైకతశిల్పి గేదెల హరికృష్ణను రాష్ట్ర రెవెన్యూశాఖ మంత్రి ధర్మాన ప్రసాదరావు ఆదివారం సన్మానించారు. శ్రీకాకుళంలో రెండు రోజులుగా జరుగుతున్న వైఎస్సార్ జీవన సాఫల్య పురస్కార గ్రహీతల సత్కార సభలో భాగంగా ఈ సన్మానం నిర్వహించినట్లు హరికృష్ణ తెలిపారు. ఇటీవల ఒడిశా రాష్ట్రం పూరీలో జరిగిన అంతర్జాతీయ సైకత శిల్ప కళా పోటీల్లో రాష్ట్రం తరఫున పాల్గొని ప్రథమ స్థానంలో నిలిచినందుకు ఈ సన్మానం నిర్వహించినట్లు తెలియజేశారు.



సైకతశిల్పి హరికృష్ణను సన్మానిస్తున్న మంత్రి ధర్మాన ప్రసాదరావు

నిబ్ కౌన్సిల్ జిల్లా ప్రెసిడెంట్‌గా ప్రత్తిపాటి

సరుబుజ్జిలి: నేషనల్ ఇండిపెండెన్స్ బిషప్స్ (నిబ్) కౌన్సిల్ జిల్లా ప్రెసిడెంట్‌గా నందికొండ గ్రామానికి చెందిన జిల్లా క్రైస్తవ మ్యారేజ్ రిజిస్ట్రార్ ప్రత్తిపాటి ప్రసాదరావు ఎన్నికయ్యారు. ఈ మేరకు ఆదివారం రాష్ట్ర ప్రెసిడెంట్ ఆర్చ్‌బిషప్ జార్జ్ నుంచి ఉత్తర్వులు వెలువడ్డాయి. తనకు లభించిన ఈ పదవి ద్వారా క్రైస్తవ సోదరుల సంక్షేమాభివృద్ధి కోసం కృషిచేస్తానని ప్రసాదరావు హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా పలువురు పాస్టర్లు, వక్తలు అభినందించారు.



మేలుకొలుపుల సందడి

ధనుర్మాస ఉత్సవాలు ఆదివారం నుంచి ప్రారంభం కావడంతో గ్రామాల్లో మేలుకొలుపుల సందడి మొదలయింది. గ్రామాల్లో ఉన్న కోదండరాముని, వెంకటేశ్వరస్వామి ఆలయాల్లో ధనుర్మాస పూజలు భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తారు. అందులో భాగంగా ప్రతి రోజూ వేకువజామున భక్తులు పురవీధుల్లో మేలుకొలుపు చేస్తూ భజనపాటలు ఆలపిస్తారు. ఈ భజనపాటలు ధనుర్మాసం 30 రోజులు పాటు ఉండటంతో మేలుకొలుపు చేస్తూ స్వామి వారి చిత్రపటాలను ఊరేగింపులు చేస్తున్నారు. భక్తిశ్రద్ధలతో ఈ పూజలను సంక్రాంతి వరకు నిర్వహించడం జరుగుతుంది.

– సాక్షి నెట్‌వర్క్



ఆమదాలవలస రూరల్: వెదుళ్లవలసలో మేలుకొలుపు చేస్తున్న భజన బృందం



సరుబుజ్జిలి: బూర్జ మండలం అన్నంపేటలో నగర సంకీర్తన చేస్తున్న విష్ణుభక్తులు



నరసన్నపేట: సత్యవరంలో మేలుకొలుపులు నిర్వహిస్తున్న నారాయణవలస భజన బృందం



సరుబుజ్జిలి: పురుషోత్తపురం రంగనాథస్వామి ఆలయంలో పూజలు చేస్తున్న అర్చకులు

వ్యవసాయ రంగానికి పెద్దపీట



సభ్యులతో ప్రమాణం చేయిస్తున్న ఎమ్మెల్యే రెడ్డి శాంతి

- ఏఎంసీ నూతన కమిటీ సభ్యుల ప్రమాణ స్వీకారంలో పాల్గొన్న ఎమ్మెల్యే రెడ్డిశాంతి

హిరమండలం: వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం వ్యవసాయానికి ప్రాధాన్యం ఇస్తోందని పాతపట్నం ఎమ్మెల్యే రెడ్డి శాంతి అన్నారు. స్థానిక సత్యనారాయణ కల్యాణ మండపంలో ఆదివారం మధ్యాహ్నం హిరమండలం మార్కెట్ కమిటీ కార్యవర్గ ప్రమాణ స్వీకారం జరిగింది. ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యే మాట్లాడుతూ వ్యవసాయ అనుబంధ రంగాల సేవల్లో నూతన కమిటీ ప్రతినిధులు ముందుండాలన్నారు. సేవే పరమావధిగా పనిచేయాలని పిలుపునిచ్చారు. సీఎం జగన్ మోహన్‌రెడ్డి పాతపట్నం నియోజకవర్గానికి అగ్రతాంబూలం ఇచ్చారన్నారు. అందుకే మరోసారి అంతా వైఎస్సార్‌సీపీ విజయానికి, జగన్ సీఎం అయ్యేందుకు కష్టపడి పని చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా నూతనంగా నియమితులైన ఏఎంసీ చైర్‌పర్సన్ సారిపల్లి నిరూష, వైస్ చైర్మన్ బి.భాస్కరరావు, సభ్యులు కె.అనుసాయ, రావడ అప్పలమ్మ, శిమ్మ పాపయ్య, వై.రామలత, ఎల్.శ్రీనివాసరావు, యు.మన్మధరావు, ఎ.లక్ష్మిబాయి, ఎస్.పార్వతి, ఎం.నినిబీ, బి.మురళి, ఎ.శ్రీనివాసబాబాప్రసాద్, సారిపల్లి ఉషారాణి, ఎం.జగదీస్‌తో ఎమ్మెల్యే ప్రమాణం చేయించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ కార్యదర్శి కులేశ్వరరావు, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ మీసాల వెంకట రామకృష్ణ, హిరమండలం, పాతపట్నం, కొత్తూరు పీఏసీఎస్ అధ్యక్షులు ఏవీ సురేష్, సూర్యనారాయణ, శ్యామసుందర్, పాతపట్నం మార్కెట్ కమిటీ చైర్మన్ కె.అర్జునుడు, ఎల్ఎన్‌పేట ఎంపీపీ రెడ్డి జ్యోతిలక్ష్మి, ఎల్ఎన్‌పేట వైఎస్సార్‌సీపీ కన్వీనర్ పి.విష్ణుమూర్తి, వైస్‌ఎంపీపీలు ప్రదీప్, వి.చిన్నారావు తదితరులు పాల్గొన్నారు.

జగనన్నే సీఎంగా ఉండాలి



పురుషోత్తంనగర్ కాలనీలో ఇంటింటి సర్వే నిర్వహిస్తున్న సర్పంచ్, నాయికులు

నరసన్నపేట: రాష్ట్రంలో పేద ప్రజలకు న్యాయం జరగాలంటే ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన రెడ్డి ఉండాలని, నరసన్నపేటలో ఎమ్మెల్యేగా ధర్మాన కృష్ణదాస్ ఉండాలని నరసన్నపేట సర్పంచ్ బూరల్లి శంకర్ అన్నారు. నరసన్నపేట మేజరు పంచాయతీ పరిధిలోని పురుషోత్తంనగర్, రాజీవ్‌నగర్ కాలనీల్లో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమంలో భాగంగా ఆదివారం ఇంటింటికీ గ్రామ వలంటీర్లు వెళ్లి సర్వే చేపట్టారు. దీంట్లో పాల్గొన్న సర్పంచ్ మాట్లాడుతూ అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ సీఎం జగన్ సంక్షేమ పథకాలు అందిస్తున్నారన్నారు. ఎంపీటీసీ డేవిడ్, వైఎస్సార్‌సీపీ నాయకులు పాల్గొన్నారు.

సేవా కార్యక్రమాలు..

హిరమండలం: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పుట్టినరోజు వేడుకల్లో భాగంగా ఆదివారం స్థానిక ప్రేమసాయి వృద్ధాశ్రమంలో అన్నదానం నిర్వహించారు. వైఎస్సార్‌సీపీ నాయకుడు లోతుగెడ్డ తులసీవరప్రసాద్ సోదరుడు ఇందిరా రామ్ ఆధ్వర్యంలో అన్నదానం ఏర్పాటు చేశారు. వారం రోజులపాటు సీఎం పుట్టినరోజు వేడుకలు నిర్వహిస్తున్నట్లు ఇందిరా రామ్ తెలిపారు. వృద్ధులకు పండ్లు, స్వీట్లు పంపిణీ చేశారు. జనవరి నుంచి వృద్ధులకు రూ.3 వేల పింఛన్ అందుతుందన్నారు. వైఎస్సార్‌సీపీ నాయకులు బెహరా వెంకట సత్యనారాయణ, పింద్రువాడ సర్పంచ్ మండ దండాసి, శిమ్మ సన్యాసి, గూడేన దాలయ్య, శిమ్మ బాబుజీ, కరణం మాధవరావు, తూలుగు తేజ, యేసుబాబు, పొగిరి దుర్గాప్రసాద్, కొయిలాపు సంజీవరావు, పడాల వెంకట కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



వృద్ధులకు పండ్లు అందజేస్తున్న దృశ్యం

ఘనంగా పెన్షనర్ల దినోత్సవం

నరసన్నపేట: స్థానిక కోవెలవీధిలోని విశ్రాంత ఉద్యోగుల సంఘ భవనంలో ఆదివారం పెన్షనర్ల దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా సీనియర్ పెన్షనర్లు 16 మందిని సత్కరించారు. కార్యక్రమంలో విశ్రాంత ఉద్యోగుల సంఘం అధ్యక్ష, కార్యదర్శులు ఎస్.ప్రభాకరరావు, బి.మోహన్‌రావు మాట్లాడుతూ పెన్షనర్ల దినోత్సవ ప్రాధాన్యతను వివరించారు. ఎస్‌టీఓ కొండలరావుతో పాటు స్టేట్‌బ్యాంకు మేనేజర్ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

కొత్తూరు: మండల విశ్రాంత ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో ఆదివారం జాతీయ పెన్షనర్స్ డే నిర్వహించారు. పెన్షన్ సాధన పితామహుడు డి.నకరా చిత్రపటానికి విశ్రాంత ఉద్యోగులు మండల సంఘం గౌరవ అధ్యక్షుడు ఎద్దు గోపాలదాసు నాయుడు, సంఘం ప్రతినిధులు డి.జమ్మయ్య, వెంకటరావు, కృష్ణచంద్రపట్నాయిక్ పూలమాలలను వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు విశ్రాంత ఉద్యోగులకు సంఘం తరఫున సత్కరించారు.

పాతపట్నం: ప్రభుత్వ ఉద్యోగాల నుంచి పదవీ విరమణ పొందినవారి సమస్యలు పరిష్కరించేందుకు ప్రాధాన్యమిస్తామని ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు పి.ఎస్.దాసునాయుడు అన్నారు. స్థానిక కోర్టు కూడలిలో ఉన్న విశ్రాంత ఉద్యోగుల భవనంలో ఆదివారం ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం, రామరాజు చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో పెన్షనర్ల డే నిర్వహించారు. పదవీ విరమణ పొందిన ఉద్యోగులను సత్కరించారు.డి.ఎస్.నకరా చిత్రపటానికి పూలమాలలు వేశారు. టి.తిరుపతిరావు, ఎస్.చిరంజీవి, సంఘం సభ్యులు బెజ్జి తవిటినాయుడు, సలాన బాజ్జి, బోడ విశ్వనాథం, పోలాకి మోహన్‌రావు, ఆర్.నారాయణమూర్తి, ఎం.రామారావు పాల్గొన్నారు



పాతపట్నం: పదవీ విరమణ పొందిన ఉద్యోగులను సన్మానిస్తున్న సంఘం సభ్యులు



నరసన్నపేట: సత్కారం పొందిన సీనియర్ పెన్షనర్లతో సంఘం ప్రతినిధులు

పొందూరు: జాతీయ ఉద్యమ నేత డి.ఎస్.నకరా సేవలు చిరస్మరణీయమని జిల్లా పెన్షనర్ల సంఘం ప్రధాన కార్యదర్శి, విశ్రాంత ఉద్యోగి అంక ధర్మారావు అన్నారు. పొందూరులోని ప్రైవేట్ ఫంక్షన్ హాల్లో ఆదివారం జాతీయ పెన్షన్‌దారుల దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా నకరా చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఉపఖజానా శాఖ ప్రతినిధి రమణమ్మ, విశ్రాంత ఉద్యోగులు డాక్టర్ వై.మల్లిబాబు, డాక్టర్ ప్రకాష రావు పాల్గొన్నారు.



కొత్తూరు: నకరా చిత్రపటానికి పూలమాల వేస్తున్న విశ్రాంత ఉద్యోగులు

ఆమదాలవలస: స్థానిక ఎస్ఎస్ఎన్ కల్యాణ మండపంలో పెన్షనర్ల దినోత్సవాన్ని సంఘం అధ్యక్షుడు సురవరపు సిమ్మినాయుడు ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించారు. పెన్షనర్ల సమస్యలపై చర్చించారు. 14 మంది సీనియర్ పెన్షనర్లను సత్కరించారు. వివిధ కళల్లో పురస్కారాలు పొందిన 10 మంది పెన్షనర్లను సన్మానించారు. ఎస్‌టీఓ ఎస్.సువర్ణరాజు, సంఘం ప్రధాన కార్యదర్శి బి.జనార్దనరావు, సంఘం గౌరవ అధ్యక్షుడు బి.మోహన్‌రావు, సంఘం సభ్యులు హెచ్.వి.సత్యన్నారాయణ, ఎస్‌బీఐ చీఫ్ మేనేజర్ బి.అనంతనారాయణ పాల్గొన్నారు.

వైభవంగా సుబ్రహ్మణ్య స్వామి తీరువీధి

కొత్తూరు: మండలంలోని పారాపురంలో సుబ్రహ్మణ్య స్వామి షష్టి ఉత్సావాల్లో భాగంగా మొదటి రోజు స్వామి వారి ఉత్సహ విగ్రహాన్ని పారాపురం, కొత్తూరు గ్రామాల్లో ఆదివారం తీరువీధి నిర్వహించారు. స్వామివారికి ప్రత్యేక పూజలు చేపట్టారు. ఈ సందర్భంగా కొత్తూరుకు చెందిన కోలాట బృందం సభ్యులు చేసిన నృత్యాలు ఆకట్టుకున్నాయి.



సుబ్రహ్మణ్య స్వామి తీరువీధిలో పాల్గొన్న భక్తులు

సందడిగా వనసమారాధన



బొడ్డెపల్లి చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న కాళింగ సంక్షేమ సంఘం ప్రతినిధులు

నరసన్నపేట: మండల పరిధిలోని చల్లబంద తోటలో కాళింగ సంక్షేమ సంఘం వనసమారాధన ఆదివారం సందడిగా నిర్వహించారు. వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. నరసన్నపేట మండల పరిధిలోని కాళింగ సంక్షేమ సంఘం సభ్యులు కుటుంబాలతో హాజరయ్యారు. రానున్న రోజుల్లో సంఘాన్ని మరింత బలోపేతం చేయాలని ఎంపీపీ ఆరంగి మురళి అన్నారు. స్వర్గీయ బొడ్డేపల్లి రాజగోపాలరావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సంఘం అధ్యక్షుడు ఉప్పాడ పూర్ణారావు ఆధ్వర్యంలో పిక్నిక్ నిర్వహించారు.